# కనకాంబరాలు

భోజనాలై పోగానే వంటిల్లు శుభ్రపరిచి వాకిట్లోకివచ్చి యీజీ ఛైరులో పడుకొంది సావిత్రి. సీతమంచంమీద నిద్రపోతోంది. పాప ఉయ్యాలలో పడుకుంది. రాజారావు ఆఫీసుగదిలో ఏదో రాస్తున్నాడు. సావిత్రి హృదయంలో ఎవోకోర్కెలురేగి అవి నైట్‌క్వీన్ వాసనలతోపాటు గాలిలో కల్సిపోతున్నాయి గాలి మంద మందంగా వీస్తున్నది వీధిలోని నైట్‌క్వీన్ వాసనలు ఆమెమీద దాడి చేస్తున్నాయ్! చంద్రుడు మబ్బులచాటునుంచి దోబూచులాడుతున్నాడు. సావిత్రికి ఆ సమయంలో కనకాంబరం చీర కట్టుకోవాలనిపించింది. తనకా కనకాంబరం చీరంటే ఎంతోయిష్టం. ఎంతో సంతోషంగా ఉంటేనేగాని ఆ చీర కట్టుకోదు.

రాజారావు గదివేపుచూసింది. చంద్రకిరణాలు ఆమె చెక్కిళ్ళమీదపడి ప్రతిబింబిస్తున్నాయా అన్నట్లు రాజారావు ముఖం ఎలెక్ట్రిక్ లైటుముందు స్పష్టంగా కన్పిస్తున్నది. రాజారావు రాతలలో మునిగి ఉన్నాడు. చంద్రునివేపు కళ్లుతిప్పి నిదానంగా పరీక్షిస్తున్నది.

యమునా తటాకినిలో గోపికాస్త్రీలతో జలక్రీడలాడే గోపాలకృష్ణుడిలాగ, అసంఖ్యాకములైన నక్షత్రములమధ్య ప్రకాశిస్తూ

## నిత్యానంద్

తన కర్తవ్యాధిక ప్రియమైన తారామణిని వెతుకుతున్నట్లు చంద్రుడు పరుగెత్తుతున్నాడు. కాని తన భర్తకుమాత్రం తనంటే ఎందుకంత నిర్లక్ష్యమో బోధపడలేదు. ఎప్పుడూ తన కాగితాల రాత, రుసరుసల మోత, భార్యంటే రోతేగాని, సరదాకైనా ఒక్కనాడు సరసాలతో గడపలేదుకదా!

కాలచక్రంమాత్రం తన సాంసారిక జీవితంలో నాల్గుసంవత్సరాల సమాంతంగా మింగేసింది. తనిప్పుడు ఇద్దరు బిడ్డల తల్లయినా వయసుమాత్ర మేమంత తరిగిపోయింది? పదిహేనవయేట పెళ్లయింది. ఇప్పుడింకా సాంసారిక జీవితాన్ని గడిపిన సంతోషం సౌఖ్యం తనకున్నదా! ఎంతసేపూ భర్త అనుమానాలూ, యీసడింపులూ, నిర్బంధింపులూ, సూటిపోటు మాటలూ, షికార్లూ, లాలింపులు తనే మెరుగును? సాయంత్రం ఆ విధిలోని భార్యాభర్తలు షికారువెళ్తుంటే తనకెంతో మాషె ముచ్చటేస్తుంది.

తీయనికోర్కె లేవో చెలరేగడంతో కుర్చీలోంచి లేచింది. సావిత్రి అడుగులో అడుగులేసుకుంటూ భర్త గదిలోకి నడిచింది. రాజారావు సావిత్రి రాకను గ్రహించినట్టు కూడాలేదు; తన పనిలో నిమగ్నమై ఉన్నాడు.

టేబిలుమీద రెండుచేతులూ ఆనించి, ఏమంటాడో నని లోలోపల భయపడుతూనే, "సినీమాకి వెళ్దామటండీ" అని అడిగింది సావిత్రి.

సమాధానంగా రాజారావు తలెత్తి తీక్షణంగా చూసి మళ్లీ తలదించుకుని రాసుకుంటున్నాడు.

"పగలల్లా ఆఫీసులోనూ, రాత్రి ఆఫీసు కాగితాలతోనూ అయితే, ఇంట్లో పెళ్లాం పిల్లలసంగతేమిటి?" సావిత్రి లోలోపలే విసుక్కున్నది. తను పెళ్లికాకముందు ఎన్నోకోర్కెలమేడలు కట్టుకున్నది. అన్నీ గాలిమేడలైకూలిపోయేయి. సినీమాకి వెళ్ళడానికైనా నోచుకోలేదు.

భార్యంటే అతనికెందుకింత అలుసు? భార్యంటే అతనికున్న అభిప్రాయాలూ, ఆదర్శాలూ, అర్థమైనా కాకపోయినా, సావిత్రి పెదవులమీది చిరునవ్వుమాత్రం క్రమక్రమంగా క్షీణించిపోయింది.

ఇంకా అలాగే నిలుచున్న సావిత్రిని చూసి, "మరేం పనిలేదా? ఎందుకా సినీమాలు? ఫేషన్లు ఆచరణలో పెట్టడానికా?" అని గర్జించేడు రాజారావు. హృదయం ద్రవించిందా అన్నట్టు సావిత్రి రెండు కళ్లలోంచీ రెండు నీటిబిందువులు స్రవించేయి. హృదయంలేని వాళ్లకు ఎదటి హృదయాలు ఎంత తపించిపోతాయో ఏం తెలుస్తుంది? గాయపడ్డ హృదయంతో మెల్లిగా పడకగదిలో కొచ్చింది

యీ సినీమాలకి వెళ్ళే ఆడా మగా పనిలేకే వెళ్తున్నారా? ఫేషన్లు నేర్చుకుని వేషాలు వెయ్యడానికే వెళ్తున్నారా? పనిలో విసుగెత్తిన హృదయాల్ని ఆనందపర్చడంకోసం వెళ్తున్నారు. సినీమాతారల ఫేషన్లవేపు పరుగెత్తే భర్తల మనస్సులను కట్టి ఇంట్లోనే ఉంచడంకోసం కొందరు వెళ్తున్నారు తనలో తానే సమర్థించుకుంది సావిత్రి

తనంటే అతని కెందుకా కోపం? తనేమైనా వ్యతిరేకంగా ప్రవర్తించేనేమో నని ఆలోచించింది. పొరపాటు వప్పుకుని బ్రతిమాలడానికైనా తనే పొరపాటూ చెయ్యలేదు. పోని కాగితాల గొడవల్లో విసుగుతో అన్నారనడానికైనా [illegible]డు. ఎప్పుడూ యింతే! కూతురు పక్క[illegible] పడుకుని ఆలోచించింది.

రాజారావు సంస్కారం కలవాడే. చాతుర్యం, అందం అన్నీ ఉన్నాయ్! కానీయైనా కట్నం పుచ్చుకోకుండా సావిత్రిని పెళ్లాడేడు. అతని సంస్కార భావాలకు, చిన్నా పెద్దా, ముఖ్యంగా కట్నం ఇచ్చుకునే శక్తిలేక, యీడొచ్చిన పిల్లను రెండేళ్లు ఇంట్లో ఉంచుకున్న సావిత్రి

---

దిస్తారు. సీతారాముల కథా ఘట్టాలు పండితులకు పామరులకు స్త్రీలకు, పిల్లలకు ఎవరికి తగినట్టు వారికి వీలుగా రచింపబడి ఉన్నాయి. పనిపాటలు చేసుకొనేవారికీ, కథలు చెప్పుకొనేవారికి పాటలు పాడుకొనేవారికి పరిశోధన చేసేవారికి, విద్యార్జన చేసేవారికి ఏ దృక్పథముతో చూసిన ఒక ప్రత్యేకత, ఒక విశిష్టత ఆ కావ్యములో కనబడక మానదు. రామాయణమును మానవులకు రాముడు చూపిన మార్గముగా మనము భావిస్తున్నాము

అధ్యాత్మ రామాయణ కీర్తనల, స్త్రీల పాటలలో ముఖ్యమైన కుచ్చల కథ శ్రీరామ జననము, సీత అనవాలు, స్త్రీలలో చాలామందికి కంఠస్థమయిన వే. రామదాసు కీర్తనలుకూడా చాలమంది పాడుకుంటునే ఉంటారు. స్త్రీలలో అక్షర పరిచయము లేనివారికయినా ఈ పాటలద్వారా రామాయణ కథాభాగాలు సుపరిచయమే

ఈ సంవత్సరములో ఒకటవ ఏప్రిల్ వినోద పావిత్ర్యముల కలయికతో అపూర్వమైనదిగా భాసించింది. మన్మథ నామ సంవత్సరము ఇటువంటి అపూర్వ కలయికలతో శుభముల నివ్వగలదని ఆశిద్దాము.

★

# ★ కనకాంబరాలు ★

తండ్రీ, ధన్యవాదాలు అర్పించేరు. పెళ్ళయి కాపురానికి వచ్చిన తర్వాత కొన్నాళ్ళు సరదాగానే ఉండి, ఇప్పుడెందుకిలాగ మారిపోయేడా అని సావిత్రి రాత్రీ పగలూ ఆలోచించేది. కాని కారణం మాత్రం కన్పించలేదు.

కారణం లేకుండా కస్సుబుస్సు మంటుంటే ఏ స్త్రీ సహించుకోగలదు? ఏదో కోపం మనస్సులో ఉంచుకుని యీ విధంగా భార్యను హింసించడ మెందుకో? ఆ కోప కారణమేదో తెలియజేస్తే, మళ్ళీ ఆ విషయంలో భర్తకు కోపం రాకుండా జాగ్రత్తపడవచ్చును. కానీ అదేమిటో అనడానికైనా వీలు లేదు. తను బిడ్డలతల్లైనా వయస్సే మాత్రం? అందం ఏమైనా తగ్గిందేమో నన్న అనుమానం కలిగింది సావిత్రికి.

రాజారావు అప్పుడే కాగితాల కట్టను పక్కకు నెట్టి, సిగరెట్టు వెలిగించేడు. సావిత్రి లేచి పాలగ్లాసు తీసుకెళ్లి టేబిలు మీద పెట్టింది. పాలుత్రాగి గ్లాసు సావిత్రి కిస్తూ, 'సావిత్రీ' అని ముఖంలోకి చూస్తూ పిలిచేడు రాజారావు. 'ఏమండీ' అన్నట్లు చూసింది సావిత్రి.

"నీ అందం శుక్లపక్ష చంద్రుడిలాగ దిన దినాభివృద్ధి పొందుతున్నదే" అన్న రాజారావు మాటలకు ఉబ్బి తబ్బిబ్బయిపోయింది సావిత్రి. ఆ సమయంలో తాను స్వర్గంలో విహరిస్తున్నానా అన్నంత ఆనందం పొందింది.

సంతోష సాగరంలో యీదులాడుతున్న మనస్సుని కూడగట్టుకుని చిరునవ్వు నవ్వుతూ "యీ అందమంతా మీకోసమేగా దాచి పెట్టేను" అని తల దించుకుని సిగ్గుతో క్రీగంట చూసింది రాజారావుని.

"నిజంగా నాకోసమే దాచేనంటావా? అయితే బాగలేదు" అంటూ గదిలోకి వెళ్ళిపోయేడు రాజారావు.

రాజారావు అన్నమాట వినిపించినా కొంతసేపటివరకూ దాని అర్థం ఆమెకు స్ఫురించలేదు.

సావిత్రి నిరుత్సాహంతో క్రుంగిపోయింది. స్త్రీలకి ఆగ్రహం వచ్చినా, అనుగ్రహం వచ్చినా, అంతే! అంతలోనే పొంగిపోతారు, అంతలోనే క్రుంగిపోతారు. బరువెక్కిన హృదయంతో వెళ్ళి పడుకుంది.

మరునాడు సాయంత్రం సావిత్రి తన కిష్టమయిన కనకాంబరం చీర కట్టుకుని, వాలు జడ వేసుకున్నది. వీధిలో పెంచుతున్న కనకాంబరం పూలూ, మల్లెమొగ్గలూ ఏరి తెచ్చి, దండగుచ్చి తలలో పెట్టుకున్నది. అద్దం దగ్గర నిలబడి చూసుకుంది అందం. పెళ్ళయిన తర్వాతకంటే యిప్పుడే ఎక్కువ అందంగా ఉన్నట్టు తోచింది.

భర్తవచ్చిన సడి విని కాఫీ ఫ్లాస్కు తెంచి గ్లాసులోపోసి రాజారావు గదిలో టేబిలుమీద పెట్టి, బూటు విప్పుతున్నది.

"సావిత్రీ సినీమా కెళ్దామా" అన్నాడు రాజారావు.

"ఏ సినీమా బాగుంది?" సావిత్రి ప్రశ్నించింది.

"బాగున్న సినీమాకే తీసుకెడతాలే! అందులో ఫేషన్లన్నీ ఆచరణలో పెట్టాలి సుమా! ఇప్పటి నీ వేషం ఏ సినీమాలోదో నాకు జ్ఞాపకంలేదు. ఎందులోది సావిత్రీ?"

సావిత్రికి కళ్లనీళ్ళు పర్యంతం అయింది. సినీమాకి వెళ్దామన్న సరదా అంతా మటుమాయమయింది. సినీమాకి తీసుకెళ్లమంటే నిన్న విసుక్కున్న మనిషి, యీరోజు తనంతట తనే సినీమాకి తీసుకెళ్తాననడం, తననిలాగ సూటిపోటిమాటలాడి నొప్పించడం కోసమా? పువ్వులు ముడిచి జడ వేసుకోకుండా శుభ్రమైన చీరయినా కట్టుకోకుండా కూర్చుంటే, 'దిష్టిబొమ్మలా ఎదురుగా కూర్చున్నావ్. చీరయినా మంచిది కట్టుకోకూడదా' అంటారు. చీరకట్టి సింగారించుకుంటే 'సానిదానిలా ఏమిటీ సింగారం' అంటారు. ఇంకెలాగ? జడవేసి పువ్వులు ముడవకుండా, చీరమార్చి కట్టుకోకుండా ఏ పుణ్యస్త్రీ ఉంటుంది?

సావిత్రికి అక్కడుండడానికి మనసవలేదు. లేచి కళ్లుతుడుచుకుంటూ వంటింట్లోకి వెళ్లిపోయింది. రాజారావు బట్టలు మార్చుకుని వంటింట్లోకి వచ్చి, "సావిత్రీ మరేం బాధపడకు! సరదాకి అన్నాను. రెండో ఆటకి వెళ్దాంలే. రెడీగా ఉండు" అన్నాడు.




"అక్కరలేదు. మీరు వెళ్ళిరండి! మీరు చూసివచ్చేక ఏ ఏ ఫేషన్లు అచరించాలో చెప్తే అవే ఆదరణలో పెడతాను!" విసురుగా ముఖం అటు తిప్పింది సావిత్రి.

"అయితే పోనీ" అంటూ రాజారావు వీధిలోకి వెళ్ళిపోయేడు.

ఒకనాడు సాయంత్రం రాజారావు ఒక స్నేహితుడిని వెంటబెట్టుకుని వచ్చేడు. పై వ్యక్తిరాక సావిత్రి గమనించలేదు. వాళ్లకి ముందుకు వేసుకుని వయ్యారంగా కాఫీ తీసుకెళ్ళి టేబిలుమీదుంచి, కొత్త వ్యక్తిని చూసి లోపలికి వెళ్ళిపోయింది. ఆ వ్యక్తి వెళ్ళిపోయేడు. రాత్రి ఎనిమిదైనా రాజారావు భోజనానికి రాలేదు. యీజీ ఛైర్‌లో నడుము వాల్చి ఏదో ఆలోచిస్తున్నాడు. సావిత్రి వెళ్ళి భోజనానికి రమ్మని పిలిచింది. రాజారావు ముభావంగానే భోజనం చేస్తున్నాడు. నిశ్శబ్దం తాండవ మాడుతున్నది.

"ఇంతవరకూ భోజనానికి రాలేదేమండీ?" అని ప్రశ్నించింది రాజారావుని.

రాజారావు ఏమీ మాట్లాడలేదు.

"ఇందాక వచ్చిన అతను ఎవరండీ?" అతను వచ్చి వెళ్ళిన దగ్గర్నుంచీ రాజారావు అలా గుండడానికి కారణం తెలుసుకోవాలని అడిగింది.

"ఫుల్ యాడ్రెసు కావాలా" తీక్షణంగా చూసేడు.

"అతని యాడ్రెసు నాకెందుకు?" దిక్కొచి ఉత్తరదక్షిణాలని చూపించినట్టు, సావిత్రి ముఖం ఆశ్చర్యం, అనుమానం సూచించింది.

"ఏమైనా భోగట్టాలు ఉత్తరం రాసి ల్సుకోడానికి!"

"ఏమిటండీ మీ అరంలేని మాటలు? అతనెవరు? నేనెవర్ని? అతనికి ఉత్తరాలు నేనెందుకు రాయాలి?" దుఃఖం కోపంతో కలిసి, సావిత్రి గొంతుక వణుకుతున్నది.

"నావి అర్థంలేని మాటలు నీవి అర్థంలేని పనులూ. సరిపోయిందిగా" రాజారావు కోపంగా చూసేడు.

"అర్థంలేని పనులు నేనేమిటి చేసేను"

"జ్ఞాపకం తెచ్చుకో" భారమంతా ఆమె మీదే వదిలేసేడు రాజారావు!

"నాకు జ్ఞాపకం లేదు! చేసిన పొరపాటేదో చెప్పండి." రెట్టించింది సావిత్రి.

"నీకు తెలియదేం? క్రొత్తవ్యక్తి ఉన్నాడనైనా ఆలోచించకుండా గదిలో కెందుకు వచ్చేవ్" రభసకి కారణం తేల్చేడు రాజారావు.

"అతనురావడం నేను చూడలేదు. లేకపోతే ఎందుకంత స్వతంత్రంగా గదిలో చొరబడతాను?" సావిత్రి పైట చెంగుతో కన్నీరొత్తుకుంది.

"నేను రావడంచూసిన దానివి అతను రావడమే చూడలేదన్న మాట బహుశా నీ అందచందాలు, సినీమా ఫేషన్లూ చూపించడానికేమో నే!" సూటిగా అన్నాడు.

"నా అందం మీకే కన్పించడంలేదు. పై వాళ్ళకేం కన్పిస్తుంది?" పౌరుషం ఉట్టిపడ్డది సావిత్రి మాటల్లో!

"నీ ఫేషన్లుచూసి అందరూ సువ్వొక సినీమాస్టారువనుకోవాలనా?" గర్జించేడు రాజారావు.

"సినీమాస్టారులే గాని ఆడవాళ్లెవరూ శుభ్రమైనచీర కట్టుకుని సింగారించుకోకూడదా? మగవాళ్లు ఏ సినీమావస్తే ఆ సినీమా ఫేషన్లతో బీచిల్లోనూ, పార్కుల్లోనూ ఆడాళ్ళ వెంట తిరిగొచ్చును. ఆడాళ్లు మాత్రం సింగారించుకుని ఇంట్లో కూర్చున్నా తప్పే! మొత్తనివారిని చూస్తే మొత్తబుద్ధేస్తుందిట! ఏదో అనుమానం మనసులో పెట్టుకుని క్రుంగి కృశించిపోతూ, నిష్ఠురంమాటలాడి ఎదటివాళ్ల మనసు నొప్పించకండి" మనసు బాగా దెబ్బతిన్నమీదట వీరావేశంతో ఏవేవో అనేసింది సావిత్రి.

"నీ యిష్టంవచ్చినట్టూ చెయ్యి" అంటూ అన్నం పూర్తిగా తినకుండా అన్నంలోనే చెయ్యికడుక్కుని లేచిపోయేడు. సావిత్రికి ఆ సమయంలో అతన్ని ఆపడానికి కూడా మనసొప్పలేదు. అప్పుడే గోడగడియారం తొమ్మిదిగంటలు కొడుతున్నది. వరసగా ఏడుగంటలు కొట్టేసరికి, రాజారావు గదిలోంచి కుర్చీ తిరగబడిన చప్పుడయింది. ఆ చప్పుడులో మిగిలిన రెండుగంటలూ లీనమైపోయేయి!

అంతవరకూ ఆగి ఆగి వస్తున్న దుఃఖం కట్ట తెంపుకునివచ్చి విజృంభించింది. ఈ గొడవకి నిద్రపోతున్న సీత లేచి వంటింట్లోకి వచ్చింది. పాపం! దానికేం తెలుస్తాయి పెద్దవాళ్ళ పోట్లాటలు! తల్లి ఏడవడంచూసి తను కూడా ఏడుపు లంకించుకుంది. సీతను ఓదారుస్తూ దుఃఖభారం తగ్గేక లేచి పడుకోబెట్టింది. తనూ అప్రక్కనే పడుకుంది. కన్నులు మూసుకున్నదే గాని నిద్రపట్టలేదు. ఏవేవో ఆలోచనలు గాలి దుమారంలాగ లేగి అంతరించి పోతున్నాయి.

ఏదో చప్పుడైతే కన్నువిప్పి చూసింది సావిత్రి. రాజారావు మంచంప్రక్క నిలబడి ఉన్నాడు. ఎంతసేపై అలాగ నిలబడి ఉన్నాడో? గభాలున మంచందిగి "పాలు కావాలా! మర్చిపోయేను" అంటూ వంటింట్లోకి వెళ్లింది. రాజారావు తిన్నగా తన మంచం దగ్గరికిపోయి కూర్చున్నాడు. సావిత్రి పాలగ్లాసు తెచ్చి రాజారావుకి అందించింది. రాజారావు ఆ గ్లాసుతో పాటు సావిత్రి వ్రేళ్లని పట్టుకుని దగ్గరకు లాగేడు.

"చాల్లెండి పాలువ్రొలగండి" అంటూ దూరంగా తప్పుకున్నది సావిత్రి.

ఈ వేసవిలో ఉక్కతో బాధపడవద్దు!



ఉషా

డీ-లక్స్ పంకాలు

ఏ. సి. 36", 48", 56", 60" పరిమాణములలోను

ఏ. సి. 16" మేజా పంకాలు, - యిటునటు తిరిగే నమూనా, చుట్టు కమ్ముల రక్షణగలది లభించును.

ప్రతిష్ఠమైన నిర్మాణానికి, మన్నికకు, పొదుపుకు పేరుగాంచినవి.

సర్కిల్ సేల్సు ఆఫీసు:-

జె ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్

120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.

తంతి: "USHAKO" : : ఫోను: 2278

మీ సమీపమునందలి డీలరులను విచారించండి

# ★ కనకాంబరాలు ★

రాజారావు పాలగ్లాసు టేబిలుమీద ఉంచి "సావిత్రీ పాలు నువ్వుకూడా త్రాగాలి లేకపోతే నేనూ త్రాగను' అంటూ మంచం దిగి సావిత్రి చెయ్యిపట్టుకుని తీసుకొచ్చేడు

"చాల్లెండి సరసం! రోజూ నేను త్రాగితేనేగాని త్రాగేవారుకారు గాబోలు పాలు?" అంటూ ముఖం పక్కకి తిప్పేసింది సావిత్రి

"నామీద కోపమా సావిత్రీ' బ్రతిమాలే ధోరణిలో మాట్లాడేడు రాజారావు

"మీమీద నాకెందుకు కోపం? కోపతాపాలు మగాళ్లు చెల్లించుకుంటారుగాని, ఆడాళ్ళకెం చెల్లుతాయి!" అక్కసు వెళ్ళబోసింది సావిత్రి

"సమయం సందర్భం కనిపెట్టి మీరూ కోపతాపాలు చెల్లించుకుంటారు' రాజారావు సమర్థిస్తూ, సావిత్రిని మంచంమీద కూర్చోబెట్టి పాలు మిగిల్చి యిచ్చేడు

"మీరు మాత్రం తక్కువవాళ్లేంటి? అవసరాలను బట్టే ఆగ్రహం, అనుగ్రహం చూపిస్తారు"

"పిల్లలు పడుకున్నారా" అన్నాడు రాజారావు ధోరణి మార్చే ఉద్దేశంతో

"ఆ" అని సమాధానమిచ్చి "ఉండండి ఇప్పుడే వస్తాను" అంటూ లేచింది "ఇప్పుడెక్కడికి' అన్నాడు రాజారావు ఆత్రంగా!

"యీ మడతచీర వదిలేసి పాతచీర కట్టుకొస్తాను మనకి యీ సింగారాలూ, ఫేషన్లూ ఎందుకు? ఎవర్ని ఆకర్షించాలి గనక? సినిమా స్టార్ లా ఫేషన్లెందుకు?" సావిత్రి మాటలు రాజారావు గుండెల్లో నాటిపోయాయి

మెల్లిగా తేరుకుని సావిత్రి దగ్గరికెళ్ళి గట్టిగా పట్టుకొని "ఏదో అన్నాను ఆమాత్రం అనకుండా ఉంటే యీ మహంకాళీ స్వరూపం ధరిస్తాను అమాంతంగా మింగేయడమా?" అంటూ మంచందగ్గరికి తీసుకొచ్చేడు

"అయితే ఆ కాళీస్వరూపాన్ని పూవాట్లతో నా పూజచెయ్యనివ్వం' అంటూ రాజారావు వక్షానికి తల ఆనించింది

సమాధానంగా రాజారావు చిరునవ్వు నవ్వేడు

"ఆడది అలంకరించుకుంటే తప్పేమిటి? సినిమా ఫేషన్ల సింగారం అంతా, ఆ పిచ్చిలోకి పోతున్న మీ మనస్సు యిటులాగి, రంజింపజేసి నేను ఆనందించడానికే గదా! సింగారించుకుని వంటరిగా షికార్లు తిరిగితే తప్పే! మీతో కలిసి నేను షికారుకి వెళ్ళినంతలో తప్పేమిటి? మీ మనస్సుకి కొత్త ఆకర్షణలను చూపి ఆనందించడానికే గాని, ఇంకెవర్ని ఆకర్షించడానికి కాదే!" సూటిగా అడిగింది రాజారావుని

రాజారావు ఏమీ మాట్లాడలేకపోయేడు అయినా తన సిద్ధాంతాన్ని వివులీకరిస్తూ, "ఆమాత్రం అదుపాజ్ఞలలో ఉంచాలిలే' అన్నాడు

ఆ తర్వాత రాజారావు ఫేషన్ల విషయం ఎప్పుడూ ఎత్తలేదు సూటిపోటి మాటలాడడంకూడా చాలావరకూ తగ్గించేడనే చెప్పొచ్చు 'అనుమానం పెనుభూతం' అన్నట్టు ఆ అనుమానంమాత్రం వదల్లేదు తను వచ్చేసరికి వీధిగుమ్మంలో నుంచున్నా పక్కింటికి వెళ్ళినా అనుమానించి దెబ్బలాడేవాడు యీ అనుమానపిశాచిని వదలించడానికి ఎన్నో ప్రయత్నాలు చేసింది సావిత్రి

ఒకనాడు సావిత్రి ఏమీ తోచక పక్కింటికి వెళ్లి బాతాఖానీవేసింది ఆసందడిలో ఎంత టైము అయిందో గుర్తులేదు అయిదు గంటలకి భర్త వచ్చే వేళయిందని ఆవిడతో చెప్పి పిల్లల్ని తీసుకుని గబగబా యింటికి వచ్చింది రాజారావు వీధి అరుగుమీద పచార్లు చేస్తున్నాడు

"ఎంతసేపై వచ్చేరండీ అంటూ తలుపు తీసింది రాజారావు లోపలికి వెళ్తూ" ఎక్కడికెళ్ళేవ్"అని గద్దించేడు

మాట్లాడకుండా లోపలికెళ్లి కాఫీ తెచ్చి ఇస్తూ "ప్రతీ చిన్న విషయాని మీకా అనుమానం వదిలిందికాదు ఆడది యింట్లో నాడు పొడిచిన దగ్గర్నుంచి పొద్దుపోయేవరకూ వంటరిగా కూర్చోగలదా? కాలక్షేపానికి ఏ ఇరుగమ్మతోనో పొరుగమ్మతో మాట్లాడితే తప్పా? పక్కింటిఆవిడరమ్మని పిల్చింది వెళ్లకపోతేబాగుంటుందా? వెళ్లనతర్వాత ఆమాటా యీమాటా ఆడుకుని రావాలా? వాళ్ల మగాళ్లున్నప్పుడు ఆవిడ నన్నురమ్మంటుందా? రమ్మంటే నేను వెళ్తానా? దీనికి అనుమానం ఎందుకు చెప్పండీ' అన్నది సావిత్రి

"యీ వేళ పక్కింటి ఆవిడ రమ్మన్నదని వెళ్తావ్ రేపుపక్కింటిఆయన రమ్మన్నాడంటావ్" రాజారావు మాటలకి "రామరామ ఏం మాటలండీ' అని నోరు నొక్కకుంది సావిత్రి

అనుమానం అనే దొక రకమైన జబ్బు లోపలే మనిషిని కాల్చేస్తుంది ఆ అనుమానం వదిలేదాకా అగ్గిమీగున్నట్టుంది కల్లుతాగిన వ్యక్తితో మాట్లాడితే ఏం ప్రయోజనమో యీ రకపు వ్యక్తులతో మాట్లాడినా అదే ప్రయోజనం మూడవ వారం టైఫాయిడ్ నడుస్తున్న వ్యక్తిమాటల్లో ఎంత అర్థముంటుంది

తన భర్త మాటల్ని పట్టించుకోడం పొరపాటే! ఆ వేడి తగ్గేక యీ పిశాచాన్ని పారద్రోలాలని నిశ్చయించుకుంది సావిత్రి

రాజారావు డ్రెస్సు మార్చుకుని ముఖం కడుక్కొని కుర్చీలో కూర్చున్నాక పక్కనే నిలబడి "నామీద మీ కెందుకా అనుమానం, అనుమానం మనిషి ఆలోచనాశక్తిని అంతరింపజేసి, పట్టుకున్న వ్యక్తిని కూడా దహించేస్తుంది" సావిత్రి సాదరంగా అన్నది

"ఎదుటి వ్యక్తిచేసే చేష్టల్నిబట్టి నడిచే నడతనిబట్టి యీ అనుమానం పుడుతుంది" రాజారావు సమాధానం యిచ్చేడు

"యింతకుముందు స్త్రీలవల్లనైనా మోసపోయారా'

"డిటెక్టివ్ లాగ క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్నావేమిటి?' రాజారావు చిన్న నవ్వు నవ్వేడు

ఆ నవ్వులో 'నువ్వెంత బాగ గ్రహించేవ్' అన్న భావం గోచరించింది

వెంటనే సావిత్రి "ఒక వ్యక్తి లంచగొండి అయితే దేశమంతా లంచగొండులే అంటారా?" అన్నది

రాజారావు ఏమీ మాట్లాడలేదు

"చెప్పండీ అని రెట్టించి ఆఖరికి రాజారావు చేత నిజమేనన్నట్లు తల ఊపించింది

"అదుపాజ్ఞల్లో పెట్టి ఎటూ తిరక్కుండా స్త్రీని నిర్బంధించినప్పుడు ఆమె చెడు త్రోవను పట్టడానికి ఆస్కారం ఉంది ఇవ్వవలసిన స్వాతంత్ర్యము ఇస్తే ఎన్నడూ బాధ లేదు'

రాజారావు వింటున్నాడు

"రోడ్డంట మీరు పోతుంటే అనేక రిక్షాలు ఎదురౌతాయి మీరు వాటన్నిటిని నిదానించి చూస్తారా ఎటువంటి ఆడాళ్లున్నారు?'

తల అడ్డంగా తిప్పేడు రాజారావు లేదనే అర్థంతో

"అదే చుట్టూ తెరకప్పి పోయే రిక్షా అయితే అందరి దృష్టీ ఆ రిక్షామీదే పడుతుంది అందులో ఎంత అందమైన యువతున్నదో చూద్దామనే ఆత్రుత'

నిజమేననిపించింది రాజారావుకి కథ చెపుంటే "ఊ" కొట్టినట్లు వింటున్నాడు

"ఆజ్ఞలో ఉంచినన్నాళ్లూ దానికి వ్యతిరేకమైన భావాలు పుడతాయి! మనిషిని ఎటూ పోకుండా నిర్బంధించి గదిలో తాళం వెయ్యగలరుగాని, మనస్సుని కట్టిపెటలేరుగా! మనస్సు ఎన్నివిధాలుగా వ్యవహరిస్తే మీరేం చెయ్యగలరు?

"మీరు ఆఫీసుకి ఎన్నిగంటలికి వెళతారు?'

సావిత్రి ప్రశ్న రాజారావుకి ఆశ్చర్యం కలిగించింది ఇంతసేపూ మాట్లాడిన ధోరణి ఇలా మారినందుకు కారణమేమిటో బోధపడలేదు రాజారావుకి "పదిగంటలకి"

"ఎన్నిగంటలకి తిరిగివస్తారు?"

(48-వ పేజీ చూడండి)

# ★ కనకాంబరాలు ★

(34-వ పేజీ తరువాయి)

"సాయంత్రం అయిదుగంటలకి"

"యీలోగా నేను యింటిదగ్గర ఎన్ని ఆటలాడినా మీరు తెల్సుకోగలరా? మీరు వచ్చేముందే నేనెందుకు వాళ్లింటికి వెళ్లి మీ చేత చివాట్లుతినాలి?" మీరు గుమ్మం దాటగానే ఆనరసుడిని ఇక్కడికే రప్పించుకుని నాలుగు గంటలుగాకా ఇక్కడే ఉంచి పంపించలేనూ?

కుర్చీలోంచి నిలబడి రెండుచేతులతోటి తలగట్టిగా పట్టుకుని "సావిత్రీ చాలు! అబ్బ! తలపగిలిపోతున్నది" అని కేకేసేడు. తరవాత మెల్లిగా కుర్చీలో చేరబడి కళ్లు మూసుకున్నాడు.

సావిత్రి మరొకకప్పు కాఫీయిస్తేతాగి ఆఫీసుకి వెళ్లేడు.

అప్పట్నుంచీ రాజారావు అనుమానం కొంత తగ్గింది. అనుమానం స్ఫురించేమాటలు మానేసేడు. అయినా మనసులోమాత్రం అనుమానంతో క్రుంగుతున్నాడని అప్పుడప్పుడు అతని చేష్టలు, ముఖభావాల్ని బట్టి గ్రహించేది సావిత్రి. ఇంతవరకూ కొంతతోవలో పడ్డాడుకదా! క్రమంగా అతనే రాజబాటని ప్రయాణంచేస్తారని సావిత్రి సంతృప్తిపడేది.

సావిత్రి సాయంత్రం వంటవండుతున్నది రాజారావు ఆఫీసునుంచివచ్చే వేళకాలేదు: సావిత్రినీ, రాజారావునీ పండుక్కి పిలవడానికి, సావిత్రితమ్ముడు వచ్చేడు. తలుపు తట్టేడు. సావిత్రి వీధితలుపుతీసి, తమ్ముడ్ని అంతా కుశలమేనా అని అడిగింది. 'ఆ' అని సమాధానం ఇస్తూ అతను లోపలికి రాగానే వీధి తలుపుగడియ వేసి, వంటింట్లోకి వెళ్లి తమ్ముడితో మాట్లాడుతున్నది. సావిత్రి మనిషి మనిషి పేరునా యోగక్షేమాలు అడుగుతూ కాఫీకలిపి తమ్ముడికిచ్చింది.

రాజారావు అప్పుడే ఆఫీసునుంచి వచ్చేడు వీధితలుపు వేసుంది. తలుపుతట్టేడు. బదులురాకపోవడంతో రెండుమూడుసార్లు పిలిచేడు.

సావిత్రి వంటింట్లో తమ్ముడితో మాట్లాడుతూ ఉండటాన్ని రాజారావు పిలుపు ఆమెకు వినిపించలేదు.

ఇన్నిసార్లు పిల్చినా సావిత్రి పలక్కపోవడమేమిటి? నేను వచ్చే వేళప్పుడుకూడా తలుపెందుకు గడియ వెయ్యాలి? రాజారావు మనసులో అనుమానం తలెత్తింది. ఏమీ తోచడంలేదు తీవ్రంగా ఆలోచిస్తూ నాలుగుసార్లు ఇటూ అటూ పచార్లుచేసేడు. అనుమానంవల్ల శరీరం దహించుకపోతున్నది.

తలుపుకి చెవి చేరువగాపెట్టి నిశ్చలంగా విన్నాడు, ఏమైనా వినిపిస్తుందేమోనని. సావిత్రి తమ్ముడితో మాటాడుతున్న మాటలూ, నవ్వులూ, అస్పష్టంగా వినిపిస్తున్నాయి.

సావిత్రి ఎవరితోనో మాట్లాడుతున్నది. ఏమిటో ఆ గుసగుసలు? తలుపు కన్నంలోనుంచి నిదానంగా చూసేడు. మసక మసకగా పురుషాకారం కనిపించింది వంటింట్లో! ఎవరోమాత్రం సరిగ్గా తెలియడంలేదు.

ఇంకేం అనుకున్నంత వరకూ వచ్చింది. రాజారావుకి తల తిరగడం ప్రారంభించింది. కాళ్ళక్రింద భూమి నడుస్తున్నట్టు, గోడ తనపైకి ఉరుకుతున్నట్టు తోచింది.

సావిత్రి తలుపేసుకుని లోపల ఏం చేస్తున్నట్టు? ఛీ...ఎంత సాహసం? ఆనాడు నాదగ్గర ఎన్నో నీతిశాస్త్రాలు వల్లించిందే! ఆడదానిని నమ్మకూడదు. రాజారావు మనస్సు 'స్టీరింగు' అర్డరులో లేని కారులాగ, పరిపరి విధాల పోతున్నది.

ఎలాగైనా వాడిని పట్టుకోవాలి. అలాగ పెరటివేపు నుంచి వెళితే......అవును. బాగుంది...కాని...పెరటివేపు వస్తే వీధి అదీ తలుపుతీసుకుని ఉడాయిస్తాడేమో! ఒక చిక్కు. రాజారావు బాగా ఆలోచించేడు.

వీధితలుపుకి పైన గడియవేసి, పెరటిత్రోవను వస్తే బాగుంటుంది. అప్పుడు వాడే దొరికిపోతాడు. బాగుంది ప్లాను. రాజారావు చప్పుడు కాకుండా వీధి తలుపు గడియ వేసేడు. గబగబ పెరటి గుమ్మందగ్గరికి వెళ్లి తలుపు గట్టిగా నాలుగైదుసార్లు తట్టేడు.



రాజమండ్రి శ్రీరామారావు ఆర్టు గ్యాలరీవారు జరిపిన చిత్రకళ పోటీలలో గెలుపొందిన వీరేశలింగ ఆస్తికోన్నత పాఠశాల బాలికలు, తదితరులు.

# ★ కనకాంబరాలు ★

ఇప్పుడు బయటపడుతుంది మనవాళ్ళ బండారం! రాజారావుకి 'ఎవరు వారు' అన్న సావిత్రి ప్రశ్న తలుపు తెరిచిన శబ్దం ఒక్కసారే వినిపించేయి!

రాజారావు కళ్లు తలుపు తెరిచిన సావిత్రిని తప్పించుకుని లోపల జనోన్ని వెతుకుతున్నాయ్!

"ఇలా వచ్చేరేమండీ వీధితోవనుండగా?" అన్న సావిత్రి మాటలు వినిపించుకోకుండానే లోపల కాలుపెట్టేడు

ఎదురుగా పీటమీద కూర్చున్న బావమరదిని చూసి, నిశ్చేష్టుడై నిలబడిపోయేడు కొండమీదనుంచి క్రిందికి తోసినట్లు ప్రాణాలు పైకెగిరిపోయేయి రాజారావుకి

బావమరిదిని పలుకరించాలన్న జ్ఞానం కూడా నశించిపోయి శిలావిగ్రహంలాగ నిలుచున్నాడు రాజారావు

"పెరటి త్రోవ పట్టేరేమిటండోయ్ బావగారూ" అన్న బావమరది మాటలు అతనికి విన్పించనేలేదు

కొంతసేపటికి ప్రాణాలు వాటి స్వస్థానం చేరుకున్నాయ్!

"ఎప్పుడొచ్చేవోయ్? అంతా కులాసాయేనా?" అన్న రెండు ప్రశ్నలూ అడిగి సమాధానం రాగానే తిన్నగా గదిలోకి వెళ్లిపోయేడు

భర్త పెరటిత్రోవని రావడానికీ, తన తమ్ముడిని చూసి నిర్ఘాంతపోడానికీ, అతని అనుమానమే కారణమని గ్రహించింది సావిత్రి

తమ్ముడిని స్నానం చెయ్యడానికి పంపించి, తను భర్తకి కాఫీ తీసుకుని వెళ్ళింది

రాజారావు కాఫీ గ్లాసు అలాగే టేబిలుమీదుంచేడు.

"సావిత్రీ! నీమీద అనవసరంగా లేనిపోని అనుమానం పడ్డాను ఇప్పుడొక గుణపాఠం నేర్చుకున్నాను యీ అనుమానంతో నిన్నెన్నోసార్లు నూటిపోటు మాటలతో నొప్పించేను ఇన్నాళ్ళబట్టీ నీ జీవితంగాను సౌఖ్యం సంతోషం యివ్వలేకపోయేను యీనాడు నా అనుమాన పిశాచాన్ని పాతాళహోమంచేసి విజయం సాధించేవ్! నా పొరపాట్లు క్షమిస్తావు కదూ" అంటూ గడ్డం పట్టుకుని ప్రాధేయపడ్డాడు

అనుకోకుండా జరిగిన యీ సంఘటనకీ, రాజారావులో కలిగిన యీ మార్పుకీ సావిత్రి ఆనందం పరిమితిలేకుండా పరుగులెత్తింది

'గతించినదాన్ని గురించి తలపోస్తే లాభమేమిటి' అని భర్తను సమాధానపరిచి వంటింట్లోకి వెళ్లింది

అంతకుముందు, తినేవాడు తిరిగేవాడుగాని, రాజారావు మనస్సు, సంతోషంగా ఉండేదికాదు హృదయం బరువుగా కొట్టుకొనేది ఇప్పుడు రాజారావు హృదయం తేలికపడింది

లేచి వంటింట్లోకివెళ్ళి "సావిత్రీ వంట వేగం పూర్తిచెయ్యి! యీలోగా మేము షికారు తిరిగి వస్తాం" అన్నాడు రాజారావు

"వంటకి తొందరేమిటి?"

"యీరోజు సినీమాకి వెళ్దాం! మేము వచ్చేసరికి సింగారాలన్నీ పూర్తిచేసుకుని రెడీగా ఉండు! మొదటి ఆటకే వెళ్దాం!' చిరునవ్వుతో అన్నాడు రాజారావు

"భోజనాలు చెయ్యకుండానే?"

"సినీమానుంచివచ్చేక భోజనం చేద్దాం!"

రాజారావు, అప్పుడే స్నానం చేసి బట్టలు వేసుకున్న బావమరదిని తీసుకుని వీధిలోకి వెళ్ళిపోయేడు

సావిత్రి ఆనందం పట్టలేకపోయింది వంటపని తొందరగా పూర్తిచేసి, మల్లెమొగ్గలూ, కనకాంబరాలూ ఏరి దండ గుచ్చింది

స్నానంచేసి, కనకాంబరం చీర కట్టుకుని, వాల్జడవేసుకుని దండ తీసి తల్లోపెట్టుకున్నది అద్దంముందు నిలబడి ప్రతిబింబం చూసుకుని తన అందానికి తనే మురిసిపోవడంలో, అప్రయత్నంగా "అందమె ఆనందం" అన్న పాట ఆమె నోటంట సన్నంగా జాలువారింది

భార్య [అప్పుడే ఆఫీసునించి వచ్చిన భర్తతో] ఏమండోయ్! ఈ సంగతి విన్నారూ? పక్కింటి సీతారామయ్యగారి అమ్మాయికి పెళ్లి నిశ్చయమైందట మధురనించి నాగస్వరం వాయించే వాళ్ళను పిలిపిస్తారట విండివనంనించి వంటవాళ్ళను పిలిపిస్తారట కుంభకోణంనించి డాన్సర్లను పిలిపిస్తారట

భర్త ఆలాగా! పెళ్లి కొడుకు ఏవూరు?

భార్య అయ్యో!—నా మతి మండిపోనూ ఆ సంగతి కనుక్కోవడమే మరిచానండీ

జి వి జి కృష్ణ, మద్రాస్

రాజారావు బావమరదితో షికారు పూర్తిచేసి తిరిగి వచ్చేడు సావిత్రి గాళ్ళ రాక గమనించకుండా పాటలో లీనమైపోయింది

"సావిత్రీ! అక్కడే పొరబడుతున్నావ్ అందం ఆనందం కాదు ఆనందమే అందం మానవ లోకానికి" రాజారావు మాటలికి పాట ఆపి "ఎందుచేత అన్నట్టు రాజారావు వేపు చూసింది

"అందం కన్నులకే విందుగాని, ఆనందం హృదయానికే విందు," లే! లే! రిక్షా వీధిలో కాసుకుకూర్చుంది" రాజారావు తొందరపెట్టేడు సావిత్రిని

సావిత్రి రిక్షాలో కూర్చుంది రాజారావు తలుపులుబిగించి తాళంవేసి ఎల్లల్ని జాగ్రత్తగా పట్టుకోమ్మని సావిత్రిని హెచ్చరించి బావమరదితో రెండవరిక్షాలోకి ఎక్కేడు

ఇంటికి తాళంవేసి తనను హెచ్చరించే భర్తవేపుచూసి సావిత్రి చిరునవ్వు నవ్వింది చిరునవ్వుచిందే ఆ ఎర్రని పెదవులు, కనకాంబరం చీరరంగులో లీనమైపోవడాన్ని రాజారావుకా చిరునవ్వు కన్పించలేదు రాజారావుకా చిరునవ్వు కన్పించివుంటే, అందులో "ఎటువంటి హృదయంగల భర్తనైనా మార్చగలిగే శక్తి, పాదదాసులుగా చేసుకోగలిగే శక్తి, స్వర్గం చూపించే శక్తి, కూడా ఆడదానిలో నే ఉన్నాయోయ్' అన్న భావం కన్పించివుండేది ★


## విచిత్రవ్యక్తి

మూలం : మార్క్ట్వేన్

అనువాదం నండూరి రామమోహనరావు

వెల రూ 1-8-0

పోస్టు ఖర్చులు ప్రత్యేకం

ఆంధ్ర గ్రంథమాల, ★ మద్రాసు-1